RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 68 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 31 శనివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బడిబాట ప్రచార జాతా





- **పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం నాణ్యమైన విద్యను అందిద్దాం**
- **జై శివారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు**
- **ప్రభుత్వ పాఠశాలలోనే సామగ్రా వికాసం**

మేడ్చల్ మే 30(నగర నిజం) మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో శుక్రవారం రోజు టి.ఎస్.యు.టి.ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జై శివారెడ్డి మాట్లాడుతూ సర్కారు పాఠశాలలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు టీ.ఎస్.యూ.టీ.ఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణవ్యాప్తంగా తలపెట్టిన 'బడి బాట ప్రచార జాతా' మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ చేపట్టిన కార్యక్రమాన్ని నూతన్ కల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జెండా ఊపి ప్రారంభించారు.

- **ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రభుత్వ పాఠశాలల్లోనే సరియైన శిక్షణ పొందిన టీచర్లు ఉంటారని, పెద్ద పెద్ద తరగతి గదులు, విద్యార్థులు ఆడుకోవడానికి విశాలమైన మైదానం ఉంటుందని. అందువల్ల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గుచూపాలని. తద్వారా నాణ్యమైన విద్యను ఉచితంగా పొందవచ్చు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు. వ్రాత పుస్తకాలు. ఏకరూప దుస్తులు. ఉచితంగా ఇస్తారన్న సంగతి గుర్తు చేశారు. ఇవే కాకుండా విద్యార్థులకు రుచి కరమైన మధ్యాహ్న భోజనం, వారానికి 3 సార్లు గుడ్లు, రాగిజావ తదితర పౌష్టికాహారం అందిస్తారు. పిల్లల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయి. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు

- **పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి మాట్లాడుతూ**

ఆలయం, మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఒక్కటిగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకం కావాలి. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ ఇంట్లోని పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్స్లో చేర్పించాలి. టీ.ఎస్.యూ.టీ.ఎఫ్ శ్రేణులు 3,రోజుల పాటు ఈ ప్రచారం నిర్వహిస్తారు. సర్కారు పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియం ఉందని, పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని, పెద్ద చదువులు చదివిన టీచర్లు ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

- **మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రైవేట్ విద్యా సంస్థలు పిల్లల తల్లిదండ్రుల ఆకాంక్షలను వ్యాపారంలా చూస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలల మాదిరిగానే మంచి విద్య అందిస్తున్నాయని పలు సర్వేలు చెబుతున్నాయి. ప్రైవేట్ స్కూల్స్ వల్ల తల్లిదండ్రులు తమ సంపాదనలో సగానికి పైగా తమ పిల్లల చదువుల కోసమే ఖర్చుచేయాల్సి వస్తోంది. అందువల్ల ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలి. అవి మూతపడితే సొసైటీకే నష్టం. కాబట్టి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది అన్నారు.

- **ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ మాట్లాడుతూ**

ప్రభుత్వం అమలుచేస్తున్న 'మన ఊరు-మన బడి', అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక సదుపాయాల కల్పన మెరుగైంది. ప్రైమరీ పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ క్లాసులను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఏఐ బేస్డ్ టీచింగ్, డిజిటల్ క్లాస్ రూమ్లు, లైబ్రరీ, ల్యాబ్లతోపాటు గేమ్స్, స్పోర్ట్స్ తదితరాలతో అద్భుతమైన వాతావరణం, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, స్కిల్స్ కలిగిన టీచర్లతో ఒత్తిడి లేని చదువుప్రభుత్వ పాఠశాలల్లోనే అందిస్తున్నారు. పిల్లల మానసిక ఆరోగ్యం, పర్సనాలిటీ డెవలప్మెంట్కి అనువుగా గవర్నమెంట్ స్కూల్స్ తయారవుతున్నాయి. విద్యా వసతుల కల్పనకు సర్కారుపై ఒత్తిడి తెస్తే బడి తప్పనిసరిగా బాగుపడుంది గుర్తు చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జై శివారెడ్డి, జనరల్ సెక్రెటరీ మదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మైపాల్ రెడ్డి, నేతలు, కుమారస్వామి, పురుషోత్తం,నూతనకల్ గ్రామ నాయకులు డబ్బిల్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమికున్నంత పాఠశాల ఉపాధ్యాయులు,మాజీ సర్పంచులు బాల్ నరసింహ, వరలక్ష్మి అశోక్ గౌడ్, కవిత జీవన్,మండల కో ఆప్షన్ నెంబర్ రుక్సానా యూనిస్ పాషా, విద్యా అభిమానులు గ్రామ నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలుసుకున్న గ్రామ నాయకులు పార్టీలకు అతీతంగా పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులు గాని మౌలిక వసతులు గాని కల్పిస్తామని తెలియజేయడం జరిగింది, నూతనకల్ గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించుటకు కృషి చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందానికి గ్రామ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది




## అబ్దుల్లాపూర్ మెట్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు







అబ్దుల్లాపూర్ మెట్ / నగరనిజం: అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో, హయత్ నగర్ మండల పరిధిలోని గుర్తింపు పొందిన డీలర్లకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంరక మందులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. వానాకాలం 2025 పంటల సాగుపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సమావేశం వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ శాఖ అధికారి (ఏడిఏ)ఎం. సుజాత మాట్లాడుతూ, నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని, పిడి యాక్టులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.డీలర్లు వ్యాపార ప్రయోజనాల కోసం రైతులను మోసం చేయొద్దని, తమ దృష్టికి నకిలీ విత్తనాల విక్రయం జరిగిందని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, మందులు విక్రయించినట్టు తేలితే నాన్ బెయిలబుల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు అందించాల్సిన బాధ్యత డీలర్లది అని వివరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాలున్నప్పుడు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. రాబోయే వర్షాకాల సీజన్ కి విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని, నకిలీ డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పోలీస్ వ్యవసాయ శాఖల సమన్వయంతో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలు నకిలీ విత్తనాల వల్ల నష్టం చెందకూడదని, అందువల్ల ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సు ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ వ్యవసాయ అధికారి పల్లవి,పోలీస్ ఆదికారులు, వ్యవసాయ అధికారులు, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





కొల్లాపూర్ మే 20( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) వీపనగండ్ల మండల కేంద్రంలో పెబ్బేటి శివ భారతి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్. తదనంతరం సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు మాజీ జడ్పీటీసీ రవి



కొల్లాపూర్ మే 30( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో అయ్యప్ప వారి పెండ్లిపిలుపు సందర్భంగా కోమారి వెంకటయ్య ఆహ్వానం మేరకు వారి యొక్క ఇంటికి వెళ్లి నూతన వధూవరులు అయినటువంటి శివ- శైలజ ను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాల్మీకి నాయుడు, జల్మనాయుడు,పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఉస్మాన్, మాజీ ఉపసర్పంచ్ మహేష్, బాలరాజు, పోచమోని రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## సులిగిరి వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులురఘుప్రోలు చంద్రశేఖర చారి



కొల్లాపూర్ మే 30 (నగరనిజంప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంట్లవెల్లి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన పెళ్లి కుమారుడు సులిగిరి విష్ణు వర్ధన్ ఆహ్వానం మేరకు విష్ణు వర్ధన్ - వైష్ణవి వివాహ వేడుకల్లో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట పాగ చిన్న రాములు బత్తుల కురుమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత కృషి సంకల్ప అభియాన్ రెండవ రోజు కృషి విజ్ఞాన కేంద్రం రంగా రెడ్డి జిల్లా ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ





రంగారెడ్డి జిల్లా /నగరనిజం: రంగారెడ్డి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మరియు కేంద్రీయ మట్టి వ్యవసాయ పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో "వికసిత కృషి సంకల్ప అభియాన్" పై విస్తృత అవగాహన కార్యక్రమం నేడు (30.05.2025, శుక్రవారం) రైతు వేదికలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి రావిచెడు, కడ్తాల్, నాంతాపూర్, ఆకుతోటపల్లి, సెట్టిపల్లి, కోనాపూర్, మాడ్గుల్, నాగిల్ల, సుద్దపల్లి గ్రామాల నుండి రైతులు ఉత్సాహంగా హాజరైయ్యారు. ముఖ్యంగా రైతులలో అభివృద్ధి చెందిన వ్యవసాయ సాంకేతికతల పరిచయం, స్థిరమైన వ్యవసాయ విధానాల అవగాహన కల్పించడం, దిగుబడిని మరియు ఆదాయాన్ని పెంచడం ఈ కార్యక్రమ లక్ష్యంగా నిలిచింది.

రైతులకు ఆధునిక వ్యవసాయ పరిణామాలు వివరించబడగా, అధునాతన పంట విధానాలు, అధిక దిగుబడి మరియు లాభం కలిగించే తోటల సాంకేతికతలు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు ఆటోమేషన్ వంటి సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై శిక్షణ ఇచ్చారు.ఖచ్చితమైన వ్యవసాయం, వనరుల సమర్థ వినియోగం, పంట ఆరోగ్య పరిశీలన, ఆటోమేటెడ్ నీటి పారుదల వ్యవస్థలపై విపులంగా చర్చించబడింది. శాస్త్రవేత్తలు రైతుల పొలాల నుండి మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించి, వాటిని విశ్లేషించి, మట్టిలో పోషకాల స్థితిని నిర్ధారించి సరైన ఎరువుల వినియోగంపై సూచనలు ఇచ్చారు. దీని ద్వారా మట్టి ఆరోగ్యం, దీర్ఘకాలిక దిగుబడి పెంపొందే అవకాశాలు సాధ్యమవుతాయని వివరించారు.

అదనంగా, పశువుల ఆరోగ్య నిర్వహణ, సాధారణ వ్యాధులు, నిరోధక చర్యలు, అధిక పోషక విలువ గల మేతపంటలు, మెరుగైన గడ్డి జాతులపై రైతులకు అవగాహన కల్పించారు. పి.ఎం కిసాన్, పి.ఎం ఫసల్ బీమా యోజన, రైతు బంధు, వ్యవసాయ యంత్రాల సబ్సిడీలపై పూర్తి వివరాలతో మార్గదర్శకత ఇవ్వబడింది. అలాగే ఆర్థిక సహాయం, సబ్సిడీలు, సాంకేతిక మద్దతుల కోసం దశలవారీగా సూచనలు అందించారు.

రైతులు–శాస్త్రవేత్తల పరస్పర సంభాషణకు ఈ కార్యక్రమం సమగ్ర వేదికగా నిలిచి, సామర్థ్యాభివృద్ధికి తోడ్పడింది. ఈ కార్యక్రమంలో 1254 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డా. ఆర్. నాగార్జునకుమార్, డా. భార్గవి, డా. ప్రియా, డా. డి. సుధీర్, డా. విజయకుమార్, డా. శ్రీకృష్ణ, డా. దిలీప్ శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయ అధికారులు శ్రీమతి శ్రీలత, శ్రీమతి అరుణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీమతి శ్రీ భుదేవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

వీరి నైపుణ్యం, క్షేత్రస్థాయి భాగస్వామ్యం ఈ కార్యక్రమాన్ని మైత్రియుతంగా మరియు ప్రభావవంతంగా మార్చాయి. గ్రామీణ వ్యవసాయ పునరుజ్జీవనానికి, రైతుల ఆదాయవృద్ధికి, స్వయం సమృద్ధి కలిగిన, సాంకేతికంగా ముందడుగు వేసే వ్యవసాయ సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమం బలమైన మద్దతుగా నిలిచింది.











# రాజుల సొమ్ము రాళ్ళ పాలు.... ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు

- శంషాబాద్ లో అనాలోచిత నిర్ణయాలతో సీసీ రోడ్ల నిర్మాణం
- అడ్డగోలుగా రోడ్ల తవ్వకాలు
- వృధా అవుతున్న ప్రజల సొమ్ము







రాజేంద్రనగర్, మే 30(నగరనిజం ప్రతినిధి): రాజుల సొమ్ము రాళ్లపాలు.... ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు అన్నట్లుగా తయారైంది రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లో అధికారుల తీరు. పది కాలాలపాటు శాశ్విత ప్రాతిపదికన నిర్మించాల్సిన పక్కా రోడ్ల నిర్మాణం కాంట్రాక్టర్లకు వరంగా మారుతోంది. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో నిర్మిస్తున్న పక్కా రోడ్లు కొద్దిపాటి వర్షానికి కొట్టుకుపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయని ప్రజల నుండి సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శంషాబాద్.... ఈ పేరు వినగానే అందరికీ టపీమని గుర్తుకు వచ్చేది ఒకవైపు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం... నెహ్రూ మరోవైపు ఔటర్ రింగ్ రోడ్డు. ఇవి నాణానికిఒకవైపు మాత్రమే.నాణానికి మరోవైపు తొంగి చూస్తే.... శంషాబాద్ అసలు స్వరూపం కనిపిస్తుంది. ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం.... ఏ వీధి చూసినా ఏమున్నది ప్రయోజనం అన్నట్లుగా తయారైంది పరిస్థితి. బీటీ రోడ్లను నిర్మిస్తే వర్షాకాలంలో కొట్టుకుపోతాయని శాశ్విత ప్రాతిపదికన సీసీ రోడ్ల నిర్మాణం చేపడతారు. ఇందుకోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తుంది. పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టాలంటే ఇందుకోసం పక్కా ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి పక్కా రోడ్లు నిర్మించే సమయంలో పది కాలాలపాటు మన్నేల సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. సీసీ రోడ్లను నిర్మించాలంటే ముందుగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, వర్షపు నీరు పోయేలా పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాల్సి ఉంటుంది. బట్ రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పరిస్థితి పూర్తి విరుద్ధంగా తయారైంది. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతూ ఉండడంతో అవి మూన్నాళ్ళ ముచ్చటగా నిలిచిపోతున్నాయి. గడిచిన 5 ఏళ్లుగా శంషాబాద్ మున్సిపాలిటీ లోని వివిధ కాలనీల్లో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సీపీ రోడ్లు కొద్దిపాటి వర్షానికి కొట్టుకుపోయేలా పరిస్థితి తయారయింది. సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టక ముందే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరా, వర్షపు నీరు పోయేలా నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. సీసీ రోడ్లను నిర్మించి 15 రోజులు కూడా గడవకముందే పది కాలాలపాటు ఉండాల్సిన రోడ్లను జేసీబీలను వినియోగిస్తూ ఎక్కడపడితే అక్కడ తవ్వేస్తున్నారు. ఫలితం.... శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఏ వీధిలో చూసినా సీసీ రోడ్ల నిర్మాణం మూన్నాళ్ళ ముచ్చటగా మారింది. కాంట్రాక్టర్లను నడపడానికి సీసీ రోడ్ల నిర్మాణం అన్నట్లుగా పరిస్థితి తయారయింది.దీంతో ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల అనాలోచితం నిర్ణయాలు కాంట్రాక్టర్లకు వరంగా మారుతున్నాయని శంషాబాద్ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి ముందే శాశ్విత ప్రాతిపదికన పనులు చేపడితే ప్రజల సొమ్ము దుబారా కాదని వారు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద రాజుల సొమ్ము రాళ్లపాలు.... ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల పాలు అంటే ఇదే కాబోలు..

# శంషాబాద్‌లో మేకల లలిత ముదిరాజ్‌కు ఘనంగా నివాళి అర్పించిన నేతలు

- ఎంఎంఆర్ గార్డెన్ లో మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమం
- నివాళి అర్పించిన వివిధ రాజకీయ పక్షాల నేతలు, అభిమానులు
- మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలు ముదిరాజ్ (సినీ నటుడు) కుటుంబ సభ్యులను ఓదార్చిన నాయకులు







రాజేంద్రనగర్, మే 30(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురా నగర్ కాలనీకి చెందిన దివంగత మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ కు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు ఘనంగా నివాళి అర్పించారు. శుక్రవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎంఆర్ గార్డెన్ లో జరిగిన మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అభిమానుల తో పాటు కుటుంబ సభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. మరోవైపు లలిత సత్యనారాయణ ముదిరాజ్ కుమారులైన ముదిరాజ్ సంఘం నాయకుడు మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలు అలియాస్ బాలకృష్ణ ముదిరాజ్ (సినీ నటుడు) కుటుంబ సభ్యులకు నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీకి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలు ముదిరాజ్ తల్లి మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో శుక్రవారం నాడు లలిత సత్యనారాయణ ముదిరాజ్ దశదినకర్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ సీనియర్ నాయకులు ఆర్ గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొలన్ సుష్మ మహేందర్ రెడ్డి, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్ (నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), శంషాబాద్ సహకార బ్యాంకు చైర్మన్ ముద్దం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నేత బొబ్బిలి కృష్ణయ్య ముదిరాజ్,మాజీ కోఆప్షన్ సభ్యురాలు చేవెళ్ల కవితా ప్రసాద్,మధురా నగర్ కాలనీ అసోసియేషన్ నేతలు జెల్లపల్లి శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, నామా శేఖర్ గుప్తా,ఈదులకంటి నరసింహ గౌడ్,సుభాష్ జీ అలియాస్ నరేంద్ర మోడీ, తోట రాములు ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్,శంషాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల మాజీ అధ్యక్షుడు కొత్త శ్రీధర్ రెడ్డి, చిన్నగండు మధు (న్యాయవాది) తదితర నాయకులు దశదినకర్మ కార్యక్రమానికి హాజరై మేకల లలిత సత్యనారాయణ ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ మేరకు ఆమె కుమారులైన మేకల పవన్ కుమార్ ముదిరాజ్, మేకల బాలు ముదిరాజ్ అలియాస్ చిన్న కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఎస్బి ఆసుపత్రిని ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్..





చౌడాపూర్ మండల ప్రతినిధి మే 30(నగర నిజం ):చౌడాపూర్ మండల కేంద్రంలో 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి నూతన ఎస్బి ప్రథమ చికిత్స కేంద్రాన్ని రెబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్,డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ ప్రసాద్,చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,ఇడిగి యాదయ్య,మణికంఠ,ఖాజా పాషా,తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి.

- లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర..
- బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్



చౌడాపూర్ మండల ప్రతినిధి మే 30 (నగర నిజం):తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు,నిరుద్యోగులకై అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని చౌడపూర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కినాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా ఉన్నాయని ఏద్దేవా చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థలం కేవలం అర గుంటకే పరిమితం చేయడంతో ఇందిరమ్మ లబ్దిదారులకు నిరాశే మిగిలే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం నిబంధనలు అతిక్రమిస్తే బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు.అరగుంటలో ఇల్లుకడితే బంధువులు వస్తే మెదిలే స్థలం ఉండదని,నిర్మాణ స్థలం పెంచి తదానుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వడంతో పాటు,అర్హులైన వారందరికీ పథకం వర్తింపచెయ్యాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉమ్మడి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ గృహనిర్మాణ బిల్లులను అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లకు మూడు రంగులు వేసి కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టించిందన్నట్లుగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు.నిరుద్యోగ యువతి,యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని,ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు.ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని విక్కీ నాయక్ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలకు చేరిన రాతపుస్తకాలు



ఇబ్రహీంపట్నం, మే 30 (నగరనిజం) : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత రాతపుస్తకాలు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు చేరాయి. గతంలో మాదిరిగా కాకుండా ఈ సంవత్సరం ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా నేరుగా పాఠశాలలకు చేరవేయడం సంతోషకరమని కురిమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. పాఠశాలలు ప్రారంభించడానికి ముందే రాతపుస్తకాలు అందుబాటులో ఉంచడం ద్వారా విద్యార్థులపై అనవసర ఖర్చు తగ్గిందని వారు తెలిపారు. పాఠశాలకు నేరుగా చేరవేయడం ద్వారా ప్రధానోపాధ్యాయులకు రవాణా ఖర్చులు, ప్రయాస తప్పాయని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచితంగా రాతపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు మరియు మధ్యాహ్న భోజనము అందించబడతాయని వారు తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. రాతపుస్తకాలు నేరుగా పాఠశాలకు అందించినట్లుగానే పాఠ్యపుస్తకాలు కూడా నేరుగా పాఠశాలకు చేరవేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

# మంగల్ పల్లి మాజీ సర్పంచ్ నారని శంకరయ్య గౌడ్ మృతి



ఇబ్రహీంపట్నం, మే 30 (నగరనిజం) : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మంగల్ పల్లి మాజీ సర్పంచ్ నారని శంకరయ్య గౌడ్ శుక్రవారం తెల్లవారు జామున మరణించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో సర్పంచ్ గా పనిచేసిన శంకరయ్య గౌడ్ మొదటి నుంచి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అనుచరుడుగా పార్టీలో పనిచేసి ఆయన వెంటే బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శంకరయ్య గౌడ్ మృతి పట్ల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. నిజాయితీగా పనిచేసే మంచి నాయకుడిని కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శంకరయ్య అందరితో ప్రేమానురాగాలతో మెలిగేవాడని గుర్తు చేశారు. శంకరయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకరయ్య గౌడ్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్, కోరె జంగయ్య, కల్వకోల్ రవీందర్ రెడ్డి, గోపగల్ల బాబులు, శ్రీనివాస్ గౌడ్, పలువురు సంతాపం తెలిపారు.

# గాంధీభవన్‌లో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మ దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ మే 30 (నగరనిజం న్యూస్ ) గాంధీ భవన్ లో కాంగ్రెస్ నాయకులు గజ్జెల కాంతం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు జన్మ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్బంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ రావ్, కార్యదర్శి అల్లం భాస్కర్, గజ్జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా కార్యకర్తలుమంత్రి శ్రీధర్ బాబు లాంగ్ లీవ్ అంటూ నేతల నినాదాలు చేసారు.

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

- ఇంద్ర పార్క్ వద్ద పెద్ద ఎత్తున నిరుద్యోగ మహాసభ ఆద్వర్యం లో ధర్నా
- కొత్త జిల్లాలకు, ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి కొత్త నోటిఫికేషన్లు వేయాలి
- రాజ్యసభఎంపి ఆర్ కృష్ణయ్య డిమాండ్



హైదరాబాద్ మే 30 (నగరనిజం న్యూస్ ) రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్ర పార్క్ వద్ద నిరుద్యోగ మహాసభ జేఏసి మోతిలాల్ నాయక్ ఆద్వర్యం లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. 5 సంవత్సరాల క్రితం కొత్తగా 23 జిల్లాలు ఇతర ఆఫీసులో పెద్ద ఎత్తున సృష్టించి మంజూరు చేశారు కానీ వీటికి ఇంత వరకు పోస్టులు సృష్టించే మంజూరు చేయలేదు. కేవలం పాత పోస్టులతోనే సర్దుబాటు చేశారు. దీని మూలంగా ఏ ప్రభుత్వ ఆఫీసులలో సరిపోను లేదు. ఆఫీసర్ స్థాయి పోస్టులలో ఒక్కొక్క ఆఫీసర్ కు 3,4 ఆఫీసులను ఇందార్జీలను పెట్టి సర్దుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా సాగాలంటే ఇన్చార్జిలతో పూర్తిస్థాయి అదికారులను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కావున కొత్త నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.ఈ సందర్బంగా రాజ్యసభఎంపి ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 6 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 DSP ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్-150 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నిరుద్యోగ మహాసభ జేఏసి మోతిలాల్ నాయక్ ,తెలంగాణా క్రాంతి దళ్ అద్యక్షులు సంఘంరెడ్డి పృధ్వీరాజ్ యాదవ్, ప్రసన్న హరికృష్ణ,తొలివెలుగు రఘు, సీనియర్ జర్నలిస్ట్ విట్టల్, మోతిలాల్ నాయక్ ,కోలా జనార్ధన్,రవి రాతోడ్ , నవీన్ పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతులకు రహదారి వదలాల్సిందే

- ప్లాట్స్ కొనుగోలుదారులు రోడ్డును మూసివేయడంతో ఇబ్బందిగా మారిన వైనం
- రోడ్డు వదలక పోతే నిరాహార దీక్షకైనా సిద్ధం అంటున్న రైతులు





మహేశ్వరం, మే 30,(నగరనిజం) : గత కొన్ని సంవత్సరాలుగా తాత్కాలికంగా ఉన్న రోడ్డును నలంద గార్డెన్స్ యాజమాన్యం మూసివేయడంతో వ్యవసాయ పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందిగా మారిందని పులిమామిడి గ్రామానికి చెందిన పలువురు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన పలువురు రైతులు తాము సాగు చేసుకుంటున్న వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం పులిమామిడి పంచాయతీ సెక్రటరీ రాజు గౌడ్ కు వినతిపత్రం అందించారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామానికి చెందిన రైతుల పొలాలకు వెళ్లేందుకు గతంలో తాత్కాలికంగా రోడ్డు ఉండేది ఆ రోడ్డును పులిమామిడి పంచాయతీ పరిధిలోని 138 లో అక్రమంగా వెలసిన నలంద గార్డెన్ లో ప్లాట్లను కొన్న యాజమాన్యం ఆ రోడ్డును మూసివేయడంతో రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నలంద గార్డెన్ గత పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీకి చెందాల్సిన పది శాతం భూమిని సైతం అప్పగించ లేదంటూ రహదారులకు సైతం అనుమతులు తీసుకోలేదంటూ రైతులు ఆరోపించారు. ఎలాగైనా తమ పొలాలకు వెళ్లేందుకు నలంద గార్డెన్ యాజమాన్యంతో మాట్లాడి రహదారి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. లేనియెడల రహదారి వదలకపోతే రైతులందరం మూకుమ్మడిగా నిరాహార దీక్ష కైనా సిద్ధమని పులిమామిడి గ్రామ పాడి రైతులు తేల్చి చెప్పారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ యం.శివశంకర్ గౌడ్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి మే 30 నగర నిజం శుక్రవారం రోజు షాద్‌నగర్ పట్టణంలో కుంట్ల నారాయణ రెడ్డి కన్వెన్షన్, లల్లో జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నందిగామ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, అనిత శ్రీనివాస్ గౌడ్, మాధవి గోపాల్ గౌడ్, సుధీర్, మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్,మరియు బంటారం కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యం రాజు గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, జనార్దన్ రెడ్డి, పరంధాములు గౌడ్, లింగారం సురేష్ గౌడ్, కల్వకోలు సుదర్శన్ గౌడ్, కల్వకోల్ శేఖర్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, ఏం అశోక్ గౌడ్, కల్వకుల్ హనుమంతు, హాజరయ్యారు.

# గున్‌గల్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం, మే 30 (నగరనిజం) : ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని యాచారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని గున్ గల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని పేర్కొన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి శోభ రాణి, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి, రాకేష్, మహేష్, రాజు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే ప్రతి ఒక్కరికీ న్యాయం

- మంత్రి కొండా సురేఖ
- వరంగల్ లో ప్రజా సమస్యలు పరిష్కరించిన మంత్రి



వరంగల్ మే 30 (నగరనిజం): కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం ఆమె హన్మకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వివిధ వర్గాల ప్రజలు హన్మకొండలోని తమ నివాసానికి చేరుకొని సమస్యలు మంత్రి సురేఖకి విన్నవించారు. ప్రతి సమస్య వింటూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ మంత్రి సురేఖ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ..ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ..పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నిరుపేద ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇస్తూ పాలన సాగిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల ముందుకు సాగుతున్నాయని తెలిపారు.



**(నగర నిజం )పంపాడు గ్రామం లో పడమటి దొడ్డి మల్లేష్ యాదవ్ గారి కూతురి ఫంక్షన్ కార్యక్రమం లో రాయికోడ్ మండల్ ఉపాధ్యక్షులు ఎండి. అతిక్ గారు, సచిన్ పాటిల్ ,గోపాలరెడ్డి , ఇమ్రాన్, సిరాజ్,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.**

# శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకులు





మనసురాబాద్/నగరనిజం : మనసురాబాద్ డివిజన్‌లోని వర్ధన్ నగర్ లో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో మహోత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. శనివారం సాయంత్రం 6 గంటలకు గంగ తిప్పా పూజా కార్యక్రమం వైభవంగా జరగనుంది. జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు అమ్మవారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొంటారని, అమ్మవారి దర్శనం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీస్సులు పొందుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల శ్రద్ధా భక్తులతో కిటకిటలాడింది.ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, వలంటీర్లు, కాలనీవాసులు ప్రత్యేక కృషి చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలులో ఆశించిన ప్రగతి సాధించాలి

- నకిలీ విత్తనాల పై ఉక్కు పాదం.
- ధాన్యం సేకరణలో భేష్.
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగిరం చేయాలి.
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.





(నగర నిజం) రిపోర్ట్ శ్రీను.రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ.జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాలలో వ్యవసాయ కార్యచరణ, వడ్ల కొనుగోలు, అంటువ్యాధులు, భూభారత్ రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల అమలుపై ఆయా జిల్లాలకలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా జిల్లాల శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ పైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబే దుల్లా కొత్వాల్, కలెక్టర్లు విజయేందిర బోయి, సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చేయడం అధికారుల బాధ్యత అన్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రకారం పైలెట్ మండలం లలో వచ్చిన దరఖాస్తులు భూ భారతి పోర్టల్ ద్వారా పరిష్కారం చేయాలన్నారు. మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల్లో వానాకాలం సీజన్ కు పంటల సాగు ప్రణాళిక, విత్తనాలు , ఎరువుల లభ్యత పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ లు,పౌర సరఫరా శాఖ అధికారులుజిల్లాలో విత్తనాలు,ఎరువులు లభ్యత, పంట నష్టం జరిగిన వివరాలు,నష్ట పరిహారం వచ్చిన వివరాలను మంత్రులకు వివరించారు. అప్పట్లో ఇండ్ల స్థలాలు మనమే ఇచ్చామని, ఇప్పుడు కూడా మనమే ఇస్తున్నామని మంత్రి రాజనర్సింహ స్పష్టం చేశారు. అయితే మంజూరైన ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ పాలేరు





ఖమ్మం: మే 30, ( నగర నిజం ప్రతిని ): ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం, సోనియానగర్ వాస్తవ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడిత్యా. హేము నాయక్ బుజ్జి కుమారుడు అనిల్ కుమార్ ప్రవంతి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కూసుమంచి లోని వారి స్వగృహం సోనియా నగర్ నందు పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ యువజన నాయకులు బెల్లంకొండ.కిరణ్ కూసుమంచి మండల నాయకులు వడిత్యా.సామా, వడిత్య.శ్రీను(ట్యాంక్), షేక్.మీరా భాయి వెంకట్రాం సేవ్యా నాగిరెడ్డి.రంగా రెడ్డి,కొక్కిరేణి.రవి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగిన దంపతుల హత్య కేసును ఛేదించిన నేలకొండపల్లి ఎస్సై





**ఖమ్మం: మే 30, ( నగర నిజం ప్రతినిధి ): పోలీసులు ఈ సందర్భంగా ఎస్సై కానిస్టేబుల్ లకు డీజీపీ చేతుల మీదగా మెమొంటోలు ఇచ్చిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కలిసి ఈరోజు మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై ని మరియు కానిస్టేబుల్ లకు స్వీట్ తినిపించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దంపతుల హత్య కేసును చేదించిన సందర్భంగా మేము సత్కరించామని చెప్పారు. ఈ కార్యక్రమనికి టిఆర్ఎస్ నాయకులు వాజీద్, పగిడికత్తుల రాంబాబు సోడెపొంగు ప్రశాంత్, పగిడికత్తు శ్రీకాంత్ సిద్ధు అజయ్ వినయ్,మరియు గ్రామ పెద్దలు అందరు పోలీస్ వారిని అభినందించారు.**

# బిఆర్ఎస్ పార్టీలో అగ్రకులాలకు ఒక న్యాయం?

- **బడుగులకు ఇంకొక న్యాయమా ?**
- **బిఆర్ఎస్ పార్టీ లో సొంత బిడ్డలు తప్పు చేసిన అందరికీ ఒకే శిక్ష ఉంటుందన్న కేసీఆర్ మాటలు నీటి మూటలేనా**
- **బిఆర్ఎస్ పార్టీలో అందరికీ ఒకే న్యాయమనుకుంటే ఈటెల రాజేందర్ ను బర్తరఫ్ చేసినట్టే కవితను పార్టీ నుండి బర్తరఫ్ ఎందుకు చేయరు**
- **కెసిఆర్ ను ప్రశ్నించిన జాజుల శ్రీనివాస్ గౌడ్**



హైద్రాబాద్ మే.30 (నగరనిజం) : బిఆర్ఎస్ పార్టీ నియమావలిని ఎవరు ధిక్కరించిన తన మన అనే భేదం లేకుండా సొంత బిడ్డలనైన వదిలిపెట్టే ప్రసక్తి లేదని అనేక సందర్భాల్లో ప్రకటించిన కేసీఆర్,నేడు తన కూతురు విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ప్రశ్నించారు టిఆర్ఎస్ పార్టీలో అగ్రకులాలకు ఒక న్యాయం బీసీలకు ఇంకొక న్యాయమా ? టిఆర్ఎస్ పార్టీకి మేము కూడా ఓనర్లమే అని అన్నా ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుండి మెడలు పట్టి గెంటి వేశారని, అదేవిధంగా పార్టీ నియమాలని ఉల్లంఘించారని టైగర్ నరేంద్ర విజయశాంతి లను పార్టీ నుండి బహిష్కరించారని ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాదేనని అంటూ పార్టీని నియమాలను ఉల్లంఘిస్తున్న కేసీఆర్ కూతురు కవితను ఎందుకు పార్టీ నుండి ఎందుకు గెంటి వేయడం లేదని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు టిఆర్ఎస్ పార్టీ నియమావళి అందరికీ ఒకే తీరుగా ఉండద అని ఆయన ప్రశ్నించారు టిఆర్ఎస్ పార్టీలో బిడ్డకు ఒక న్యాయం,బడుగులకు ఇంకొక నీతినా నాని ఆయన నిలదీశారు బహిరంగంగా టిఆర్ఎస్ పార్టీ నియమాల్ని ఉల్లంఘించి మాట్లాడుతున్న కవితను కెసిఆర్ పల్లెత్తు మాట అనకు ఉండడంలో అంతర్యం ఏమిటని కవిత లాగానే టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలు మాట్లాడితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇలాగే మౌనంగా ఉండేదా అని ఆయన నిలదీశారు టిఆర్ఎస్ పార్టీలో 60 లక్షల మంది సభ్యత్వం తీసుకున్న సాధారణ కార్యకర్త కైనా కేసిఆర్ సొంత కూతురు కైనా నియమావళి ఉండాలంటే టిఆర్ఎస్ పార్టీకి దమ్ముంటే కవితపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేదంటే టిఆర్ఎస్ పార్టీలో కేవలం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను మాత్రమే బలి చేస్తామని అగ్రకులాల జోలికి అలాగే కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోలేమనీ కేసీఆర్ బహిరంగంగా ప్రకటించాలని ఆయన కోరారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు టిఆర్ఎస్ ను విశ్వసించాలంటే కవితపై చర్యలైన తీసుకోవాలి లేదంటే బీసీ బిడ్డలైన ఈటల రాజేందర్, ఆలే నరేంద్ర విజయశాంతిలను బహిష్కరించడం తాము చేసిన తప్పిదమని ఒప్పుకోవాలని ఒక ప్రకటనలో కేసీఆర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేసారు.

# సోషల్ వెల్ఫేర్ గురుకులాల సెక్రటరీ వర్షిణీపై కఠిన చర్యలు తీసుకోవాలి



లాలాపేట /నగరనిజం : సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పట్ల ఆ సంస్థల సెక్రటరీగా ఉన్న ఐఏఎస్ అధికారిణి మాట్లాడిన మాటలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయనీ స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను అన్నారు. ఈ మేరకు శు క్రవారం ఆయన తార్నాకలో విలేకరులతో మాట్లాడుతూ అందులో చదివే పేద విద్యార్థులే బాత్రూంలు క్లీన్ చేసుకోవాలి, వంట చేసుకోవాలి, ఊడ్చుకోవాలంటూ మాట్లాడిన మాటలు విద్యార్థుల పేదరికాన్ని ఎత్తి చూపే విధంగా ఉన్నాయన్నారు. భాధ్యతగల అఖిల భారత సర్వీసుల్లో ఉన్న అధికారి ఈ విధంగా బాధ్యతారాహిత్యంగా గురుకులాల్లో చదివే వారంతా టూ మచ్ పాష్ సొసైటీకి చెందిన వారు కాదు అని పేద స్థితిని తెలిపేలా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ వెంటనే ఆమెను గురుకులాల సెక్రటరీ పదవి నుంచి తొలగించాలనీ, క్రింద వర్గాల పేదరికాన్ని ఎత్తి చూపుతూ కించపరిచేలా మాట్లాడినందుకు అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు.

# ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత డా.జయప్రసాద్‌ను

- **సన్మానించిన గీతా సత్సంగ్ సేవా సమితి**
- **అధ్యక్షులు చల్లా నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవగారి రమేష్...**



నగర నిజం,తాండూర్ ప్రతినిధి మే 30: వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డా. జయప్రసాద్ కు ఉత్తమ సేవ రత్న అవార్డు రావడం పట్ల శుక్రవారం గీతా సత్సంగ్ సేవా సమితి అధ్యక్షులు, సభ్యులు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం వైద్య వృత్తి ద్వారా డా. జయప్రసాద్ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఆయన అందిస్తున్న సేవలకు గాను మరిన్ని ఉత్తమ అవార్డులు పొందాలని, కీర్తీ ప్రతిష్ఠలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గీతా సత్సంగ్ సేవ సమితి అధ్యక్షులు చల్లా నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవగారి రమేష్ కుమార్, సలహాదారులు వాసు, మధుసూదన్, మాధవరెడ్డి, బస్వరాజ్, నర్సింలు, సాయిరెడ్డి, బుచయ్యా, ఆకుల కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి

- **ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్**



చౌటుప్పల్ మే 30 (నగర నిజం) :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీచైతన్య,అంబిటాస్,నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల క్రితం జిల్లా విద్యాధికారి కి అనుమతులు లేని పాఠశాలలపై ఫిర్యాదు చేయగా వారు స్పందించి ఈ పాఠశాలలకు ఎలాంటి అనుమతులు లేవు ఈ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు. కానీ చౌటుప్పల్ మండలం తో పాటు జిల్లాలో అనుమతులు లేకుండా వచ్చిన అన్ని పాఠశాలలో జిల్లా విద్యాధికారి కనుసైగల్లో నడుస్తున్నాయన్నారు. బాధ్యతగా ప్రభుత్వ విద్య అందరికీ అందే విధంగా వ్యవహా రించాల్సిన వారే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మారడం సరైనది కాదన్నారు.వెంటనే జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో కాలనీలో ఒక బాబు ప్రవేట్ పాఠశాలలో చేరితే మా బాబును ప్రవేట్ పాఠశాలలో చేర్చాలని రంగుల లోకంలో తల్లిదండ్రులు మునిగి వారి రక్తం ధారపోసైన సరే వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని చెప్పి ప్రైవేటు పాఠశాలలకు కష్టాలు ఎదురైనా పంపుతున్నారు. మార్కెట్లో కొత్త పేరుతో కొత్త కొత్త పాఠశాలలు తీసుకొచ్చి ఇష్టానుసారమైన ఫీజులు నిర్ణయిస్తా ఉన్నారు. ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు అన్ని పాఠశాలలకు ఒకే ఫీజు ఉండే విధంగా పాఠశాల ఎదుట ఫీజు బోర్డు పట్టిక ఏర్పాటు చేయాలి అన్నారు. అదేవిధంగా అకాడమిక్ ప్రారంభంలో అన్ని పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారం అరికట్టాలన్నారు.ఈ అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ జిల్లా వ్యాప్తంగా అందరు విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# 9వవార్డు కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో

- **5 లక్షల మున్సిపల్ నిధుల నుంచి తొమ్మిదవ వార్డులలో అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,**





షాద్నగర్ ప్రతినిధి మే 30 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని 7,8,9,10 వార్డు కౌన్సిలర్ తో కలిసి రూ.20 లక్షలతో అండర్ డ్రైనేజ్ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపల్ సాధారణ నిధులతో పనులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, జండగూడెం కరుణ శ్రీ సుదర్శన్ గౌడ్,జయమ్మ జనార్దన్ చారి,సోమ్లా నాయక్, మాధవి గోపాల్ గౌడ్,అనిత శ్రీనివాస్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, విష్ణుమూర్తి,మాసుల లక్ష్మయ్య,రవి నాయక్, పేపర్ యాదయ్య గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి,ప్రకాష్ చారి,మేకల రాఘవేందర్ యాదవ్,బండి కృష్ణ,వడ్ల విష్ణు చారి , బండి శ్రావణ్,శ్రీనివాస్, పాల్గొన్నారు.


# ఎస్ వి బేకరీ పక్కన నవ్య శ్రీ జనరల్ స్టోర్స్, గిఫ్ట్ ఐటమ్స్, జిరాక్స్ సెంటర్ను ప్రారంభించిన ప్రొప్రైటర్ రమేష్ గౌడ్





**మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ మున్సిపాలిటీలో హై స్కూల్ పరిధిలోని ఎస్ వి బేకరీ పక్కన నవ్య శ్రీ జనరల్ స్టోర్స్ జిరాక్స్ సెంటర్ను పరారంభించడం జరిగిందని తూప్రాన్ డివిజన్ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ధరలో బుక్కులు, జనరల్ స్టోర్స్ ఐటమ్స్, గిఫ్ట్ ఐటమ్స్ స్కూల్ టెస్ట్ బుక్స్ చాలా తక్కువ ధరలో విక్రయించడం జరుగుతుందని స్కూల్లో యొక్క ప్రతి ఒక్క బుక్ లు విక్రయించడం జరుగుతుందని,ప్రోప్రేటర్ రమేష్ మీడియాతో తెలిపారు.**

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘు నందన్ రావు.



మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్: వివరాలకు వెళ్తే చేగుంట గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇట్లా భాను వివాహ వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉమ్మడి మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ మెదక్ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్ కాలాకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ తూప్రాన్ మండల అధ్యక్షులు పిట్ల పోచయ్య వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశించడం జరిగిందని తూప్రాన్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పిట్ల మీడియాతో తెలిపారు.

# 12 వార్డులో డ్రైనేజీలు ధ్వంసమై దుర్వాసనలు,

- **త్వర్తిగతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి :హైదర్గూడా గ్రామస్తులు.**
- **మున్సిపాలిటీకి గగ్రాంట్స్ విడుదల కాగానే డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం : తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి.**





మెదక్ బ్యూరో/ నగరనిజం: తూప్రాన్: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హైదర్గూడా వార్డు పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం అయిందని, గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని, వర్షాకాలంలో మురుగునీరు ఇంటిలోకి రావడం జరుగుతుందని, పురుగులు కీటకాలు పాములు వర్షాకాలంలో ఇంట్లోకి రావడం జరిగిందని, గ్రామంలో పూర్తిగా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించిన అనంతరమే ఊర్లో వేయాలని మీడియాతో హైదర్గూడా వాసులు బాధను వెళ్ళవచ్చుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిని వివరణ కోరగా హైదర్గూడా వార్డులలో డ్రైనేజీలో డామేజ్ గురించి మా దృష్టికి ఫిర్యాదు చేయడం జరిగిందని గ్రాంట్స్ విడుదల కాగానే హైదర్గూడా గ్రామానికి సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ ఎస్టిమేషన్ వేయించడం జరుగుతుందని, త్వర్తిగతిన పూర్తయ్య చూస్తానని మీడియాతో తెలిపారు. 12వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగాధరి వెంకటేష్ మాదియాతో మాట్లాడుతూ ఇదివరకే మున్సిపల్ కమిషనర్ కు డ్రైనేజీ, రోడ్డు, డ్రైనేజ్ సమస్య త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ కు విన్నవించుకుంటున్నామని మీడియాతో తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE